"దొంగ-దొంగ" నుంచి ఒక పాట

కొత్త బంగారు లోకం
మాకు కావాలి సొంతం
గాలి పాడాలి గీతం
పుడమి కావాలి స్వర్గం

జంట నెలవంకలుండే నింగి కావాలి మాకు
వెండి వెన్నెల్లలోనే వెయ్యి కలలు పండాలి మాకు
పువ్వులే నోరు తెరిచి, మధుర రాగాలు నేర్చి
పాటలే పాడుకోవాలి అది చూసి నే పొంగి పోవాలి

మనసనే ఒక సంపద ప్రతి మనిషి లోనూ ఉండనీ
మమతలే ప్రతి మనసులో కొలువుండనీ
మనుగడే ఒక పండగై కొనసాగనీ //కొత్త..//

ఓడిపోవాలి స్వార్థం ఇల మరచిపోవాలి యుద్ధం
మరణమే లేని మానవుడే ఈ మహిని నిలవాలి కలకాలం
ఆకలే సమసిపోని అమృతం పొంగిపోనీ
శాంతి శాంతి అను సంగీతం ఇంటింట పాడనీ ప్రతి నిత్యం

పేదనే ఇక తొలగనీ వేడుకే ఇక వెలగనీ
ఎల్లలా పోరాటమే ఇక తీరనీ
ఎల్లరూ సుఖ శాంతితో ఇక బ్రతకనీ //కొత్త../